క్లుప్తంగా

పీటీసీలో కంటి వైద్యశిబిరం



మడికొండ : కాజీపేట మండలం మడికొండ లోని పోలీస్ శిక్షణ సెంటర్‌లోని ఇండోర్ అండ్ అవుట్ డోర్ ట్రెయినీలకు సోమవారం హను మకొండ శరత్ మాక్స్ విజన్ హాస్పిటల్ ఆధ్వ ర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపల్ రాగ్యా నాయక్, అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ రమణబాబు పాల్గొన్నారు.

చెరువులను కాపాడుకుందాం

నయీంనగర్ : మునిషి మనుగడ ఉండాలంటే చెరువులను రక్షించుకోవాలని ఓరుగల్లు చెరు వుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు వక్కల కుమార్ అన్నారు. సోమవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ రియల్టర్లు, భూ అక్రమా ర్కులు చెరువులను కబ్జా చేయడంతో పర్యావ రణ సమతుల్యం దెబ్బతిని, అతివృష్టి, అనావృ ష్టితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఆక్రమిత చెరువులను పునరుద్ధరణ చేయాలన్నారు. కార్యక్రమంలో ఆకుల రవి, తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఖిలా వరంగల్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయా లని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి కోరారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాని పురస్కరించుకుని సోమవారం వరంగల్ కరీ మాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారులను ఆ యన శాలువాతో ఘనంగా సత్కరించారు. అ నంతరం రవి మాట్లాడుతూ రాష్ట్ర సాధన కో సం కొంతమంది ఉద్యమకారులు జైలు పాల య్యారన్నారు. కొందరు రిమాండ్లు ,బైండో వర్లు అయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఉద్యమకారులను గుర్తించి ప్రసంసా పత్రాలను అందజేయాలని కోరారు. కార్యక్ర మంలో ఆనంద్, కిషోర్, రమేష్, రాజేందర్, సంపత్, వెంకటేశ్వర్లు, మోహన్, గౌతమ్, స్రవంతి, తుమ్మ సుమలత పాల్గొన్నారు.

ఘనంగా హరీశ్‌రావు జన్మదిన వేడుకలు



హసన్‌పర్తి: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జన్మదిన వేడుకలు భీమారంలో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బర్త్‌డే కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్, రైతుబంధు సమితి జిల్లా మాజీ కార్యవర్గ సభ్యుడు విక్టర్ బాబు, దేవస్థాన మాజీ చైర్మన్ చింతల లక్ష్మణ్, నాయకులు సమ్మయ్య, సరోజన, చింతల రమే ష్, శ్రీధర్, భగత్ తదితరులు పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు యూనిఫాం అందజేత



మడికొండ : కాజీపేట మండలం రాంపూర్‌లో సోమవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హ రీష్‌రావు జన్మదినం సందర్భంగా ఎన్నారై తక్క లపల్లి అరవింద్ ఆదేశాల మేరకు మాజీ స్టేట్ హాస్‌ఫెడ్ డైరెక్టర్ తక్కళ్లపల్లి రాంగోపాల్ డప్పు కళాకారులకు యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో మునిగాల బాబు, సంద్ర సుగు ణాకర్, మాదాసి శ్రీను, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం



హన్మకొండ: దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్‌ను ప్రజాసం ఘాల నాయకులు సన్మానించారు. సోమవా రం హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద రాజేందర్‌ను అసైన్డ్ భూమి సమితి వ్యవ స్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్, డీబీ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, నాయ కులు మేకల సాంబయ్య, మోరె ఐలయ్య, గిన్నారపు ప్రసంగి, ఓడెల సురేష్, బొమ్మెన కుమార్, గిన్నారపు కిరణ్ శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సంద ర్భంగా రాజేందర్ మాట్లాడుతూ పీడిత వర్గాల కోసం తన పోరాటాన్ని కొనసాగిస్తానన్నారు.

దుర్గంధమయంగా బీట్ బజార్

- వ్యర్థాలతో స్తంభించిన డ్రెయినేజీలు
- రోడ్లవెంట ప్రవాహంలా మురుగునీరు
- అవస్థల్లో వ్యాపారులు, వినియోగదారులు



బురదమయంగా బీట్‌బజార్‌లోని మెయిన్‌రోడ్డు



చెత్తతో నిండిన మురికి కాల్వ

వరంగల్ చౌరస్తా : వ్యాపార, వాణిజ్య కేంద్రమైన పాత బీట్ బజార్ సోమవారం దుర్గంధమయంగా మారింది. డ్రెయినేజీల్లో వ్యర్థాలు పేరుకపోయి స్తం భించిపోయాయి. రోడ్ల వెంట మురుగు ప్రవాహం లా పారింది. దీంతో పాదచారులు, వాహన చోదకు లు, వ్యాపారులు, వినియోగదారులు భరించలేని దుర్వాసనతో ముక్కులు మూసుకున్నారు. మరో వైపు రాకపోకలు సాగించలేక నానా అవస్థలు ప డ్డారు. పాతబీట్ బజార్‌లో ఏళ్ల కిందట నిర్మించిన డ్రెయినేజీలు ఉన్నాయి. చాలా చోట్ల దెబ్బతిన్నాయి. పాడైన ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ, ఆలుగడ్డతోపాటు పొట్టు, ఇతర కిరాణ తదితర షాపుల్లో వ్యర్థాలను బల్దియా పారిశుద్ధ్య వాహనాల్లో సేకరించడం లేదు. దీంతో వ్యర్థాలను డ్రెయినేజీల్లో పారబోస్తున్నారు. దీంతో డ్రెయినేజీ చెత్త చెదారం రోజుల తరబడి కంపు వాసన కొడుతోంది. చిన్నపాటి వర్షానికి కూడా రో డ్లపై మురుగు మేటలు కడుతోంది. నిత్యం కోట్లాది రూపాయల వ్యాపార లావాదేవిలు జరిగే బీట్ బజార్‌పై పాలకవర్గం, ఇంజినీర్లు నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారు. పారిశుద్ధ్య విభాగం సిబ్బంది వి ధుల పట్ల బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. పాలక వర్గం పెద్దలు, ఉన్నతధికారులు దృష్టిసారిం చి, డ్రెయినేజీలను లెవల్ మేరకు నిర్మించాలని, రోజు వారీగా షాపుల్లో చెత్త చెదారాన్ని సేకరించడం తో పాటు డ్రెయినేజీల్లో పూడికతీత పనులు చేపడితే సమస్యకు పరిష్కారం లభించనుంది.

కోటలో సమస్యలు పరిష్కరించాలి



మంత్రి కొండా సురేఖకు సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న సాగర్ల శ్రీనివాస్, గజ్జెల శ్యామ్

ఖిలావరంగల్ : పడమర, మధ్యకోటలోని ప్రధాన సమస్యల పరిష్కారంతో పాటు నాగమయ్య గుడి, మ్యూజియం అభివృద్ధికి తక్షణమే చర్యలు తీసు కోవాలని కాంగ్రెస్ నేతలు సాగర్ల శ్రీనివాస్, గజ్జెల శ్యామ్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అటవీ, పర్యావర ణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను వారు కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పడమరకోట మాల అగర్తరోడ్డులో నాగేంద్రస్వామికి ఆలయ నిర్మాణం చేయాలని, నిర్లక్ష్యంగా వదిలేసిన మ్యూ జియం భవనాన్ని తక్షణమే ప్రారంభించాలని, రోడ్లు, డ్రెయినేజీలను అభివృద్ధి చేయాలని విన తిలో మంత్రిని కోరామని తెలిపారు. కోట అభివృ ద్ధికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె ఫోన్‌లోనే ఉన్నతాధికారులను ఆదేశించినట్లు వారు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో జూలూరి ప్రవీణ్, తదిత రులు ఉన్నారు.

కూరపాటి తేనీటి విందుకు రాష్ట్ర మంత్రులు



తేనీటి విందుకు వచ్చిన మంత్రులు సీతక్క, పొన్నం

హన్మకొండ: హనుమకొండ బాలసముద్రంలోని ఆచార్య కూరపాటి వెంకటనారాయణ స్వగృహంలో మంత్రులు తేనీటి విందు స్వీకరించారు. సోమ వారం హనుమకొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో జరిగిన దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనేందుకు వ చ్చిన మంత్రులు ధనసరి అనసూయ, పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ మధుయాస్కీ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజును ప్రొఫెసర్ తేనీటి విం దుకు ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన నివాసా నికి చేరుకుని ఆతిథ్యం స్వీకరించారు. ఆచార్య వడ్డే రవీందర్, గుగులోతు వీరన్న, రాంరెడ్డి, కందకట్ల సుధాకర్, డాక్టర్ సంగని మల్లేశ్వర్, తిరుపతి, ఎర్ర బొజ్జ రమేష్ పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లల పేర్లు నమోదు



పేర్లు నమోదు చేసుకుంటున్న ఉపాధ్యాయులు

హసన్‌పర్తి : బడి ఈడు పిల్లల నమోదు కార్యక్రమా నికి మండలంలోని వంగపహాడ్‌లో శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటిం టా తిరుగుతూ నమోదు కార్యక్రమం చేపట్టారు. ప్రస్తుతం పిల్లలు బడికి వెళ్తున్నారా? ఇంటి వద్దనే ఉంటున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే పిల్లల వివరాలు సేకరించారు. వారిని సర్కార్ పాఠశాలల పంపించాలని సూచిం చారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే శిక్షణ పొందిన ఉపా ధ్యాయుల ద్వారా బోధన జరుగుతోందన్నారు. ఈ ఏడాది 13 మంది విద్యార్థులు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న గురుకులాలకు ఎంపికైన ట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి స్థానికులు సహకరించాలని కోరారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు అరుణకుమారి, రాణి, మా లతి, శ్రీవర్ధన్, భాను తదితరులు పాల్గొన్నారు.

అలరించిన రాణి రుద్రమదేవి నృత్యరూపకం



మంత్రులతో నృత్యవిద్యార్థులు

హన్మకొండ కల్చరల్ : తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం హంటర్‌రోడ్ లోని డీ కన్వెన్షన్ హాల్‌లో వరంగల్ పశ్చిమ ఎమ్మె ల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు సన్మానోత్సవ నిర్వహించా రు. సద్గురు శివానంద నృత్యమాల కళాక్షేత్రం కూ చిపూడి నృత్యవిద్యార్థులు రాణి రుద్రమదేవి నృత్య రూపకాన్ని ప్రదర్శించి అలరించారు. కార్యక్రమం లో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, జిల్లా కాం గ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కడియం కావ్య, శివానంద నృత్యమాల గురువు బొంపల్లి సుధీర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే జేఏసీ నాయకులకు సన్మానం



సన్మానం పొందిన రైల్వే జేఏసీ నాయకులు

కాజీపేట రూరల్ : కాజీపేట తెలంగాణ రైల్వే జేఏసీ నాయకులకు సోమవారం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో సన్మానం జరిగింది. వరంగల్ హంటర్‌రోడ్‌లోని డి కన్వెన్షన్ హాల్‌లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యం లో రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింగరావు, ఏఏసీ బృందం పాక వేదప్రకాష్, గుర్రపు సుధాకర్, ఆర్.రమేష్, ఎం.మ హేష్, వి.తిరుపతి, కళ్యాణ్‌శ్రీనివాస్, కె.సంగమ య్య, పి.సారయ్య, ఎ.శ్రీనివాస్, ఎస్.హరిబాబు, కెఎస్.రావు, పాక ఓంప్రకాష్, చింత తిరుపతి, పోలు శ్రీనివాస్‌లను శాలువాలతో సన్మానించి జ్ఞాపి కలను అందజేసినట్లు రాఘవేందర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

కాజీపేట: నగరంలోని 47వ డివిజన్ డీజిల్‌కాలనీ ప్రధాన రహదారిపై యూ టర్న్ తీసుకుంటున్న ద్విచక్ర వాహనాన్ని ఓ కోళ్ల వ్యాన్ ఢీకొనడంతో ఇ ద్దరు పిల్లలతో పాటు మరో ఇద్దరు తీవ్రంగా గాయ పడ్డారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. కా జీపేట మండలం మడికొండకు చెందిన యశ్వంత్ (21), కన్ని (21), మరో ఇద్దరు చిన్నపిల్లలతో కలిసి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనంలో పెట్రోల్ పోయించుకోవడం కోసం రోడ్డు క్రాస్‌చేస్తుండగా అతివేగంగా వచ్చిన కోళ్ల వాహనం అదుపు తప్పి ఢీకొంది. ఈ ఘటనలో యశ్వంత్, కన్నిలు తీవ్ర గాయాలు కాగా పిల్లలకు స్వల్ప గాయాలయ్యాయి. 108 సిబ్బంది క్షతగాత్రు లను ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పించారు.

అకాల వర్షానికి తడిసిన ధాన్యం



హసన్‌పర్తి : ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షా నికి పంట తడిసిముద్దయింది. కోసిన పంటను రైతులు కల్లాల వద్ద ఆరబోశారు. అయితే వర్షాల కారణంగా పంట వరదకు తడిసిపోయింది. మం డలంలోని వంగపహాడ్, ముచ్చర్ల, పెగడపల్లి నాగారం గ్రామాల్లో ఈ పరిస్థితి నెలకొంది. తూకం వేసిన ధాన్యం సంచులు ముద్దయ్యాయి. సుమారు ఐదువేల క్వింటాళ్ల ధాన్యం తడిసినట్లు రైతులు తెలిపారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారపల్లి రాంచం ద్రారెడ్డి డిమాండ్ చేశారు.

అమరవీరులకు ఘననివాళి

ఖిలా వరంగల్ : వరంగల్ రంగశాయిపేటలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయ నిర్మాణ స్థలంలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో సోమ వారం రాష్ట్ర ఆవిర్భావ, దశాబ్ది వేడుకలు ఘనంగా జరిగాయి. స్వరాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల స్మారక స్తూపానికి నరేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండా, బీఆర్‌ఎస్ పార్టీ జెండాను ఆవిష్క రించి అమరుల సేవలను కొనియాడారు. అనం తరం తెలంగాణ ఉద్యమ కారులకు ఆయన ప్రశం సపత్రాలను అందజేసి శాలువాలతో సన్మానిం చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సిద్దం రాజు, దిడ్డి కుమారస్వామి, వెల్పుగొండ సువర్ణ, పల్లం పద్మ, రవి, మరుపల్లి రవి, సోమిశెట్టి ప్రవీణ్, కార్య కర్తలు పాల్గొన్నారు.

నియామకపత్రాల అందజేత

మడికొండ: కాజీపేట మండలం మడికొండ-రాం పూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లోని కాకతీయ వీవర్స్ వెల్ఫేర్ పొదుపు, పరపతి సహకార సంఘం లిమిటె డ్‌లో మే నెల 26న 9 మంది డైరెక్టర్ల ఎన్నికలు నిర్వ హించారు. 9 డైరెక్టర్లకు 23 మంది దరఖాస్తు చేసు కున్నారు. ఇందులో 364 మంది సభ్యులకు 247 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. గ్యాదర బోయిన రాధిక తిరుపతి, అముదాల జ్యోతిభాస్క ర్, కూరపాటి విజయ్‌కుమార్, ఊరుగొండ శ్రీరాములు, ఇంజమూరి ఉపేందర్, లకుం సదానందం, సిద్ధిరాములు, చెడుపాక ప్రభాకర్, ధార్న రంగస్వామిలు డైరెక్టర్లుగా ఎంపికయ్యారు. గెలుపొందిన వారికి సోమవారం నియామక పత్రా లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపికైన నూతన డైరెక్టర్లు మాట్లాడుతూ టెక్స్‌టైల్ పార్కును అభివృద్ధి చేయడమే లక్ష్యం అని, పార్క్‌లోని ప్రతి యూనిట్ పని చేసేందుకు కృషి చేస్తామన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మడికొండ: కాజీపేట మండలం రాంపూర్ గ్రామా నికి చెందిన చందరాజు వెంకటేశ్ (46) ఆదివారం గుండెపోటు రాగా కుటుంబ సభ్యులు ప్రైవేట్ ఆస్ప త్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసు కున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మృతదే హానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓ దార్చారు. వెంకటేశ్ కుటుంబానికి అండగా ఉం టామని భరోసనిచ్చారు. ఆయన వెంట తక్కళ్లపల్లి రాంగోపాల్‌రావు, విజయ్‌రావు, తదితరులు ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



కాజీపేట : కాజీపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రగతినగర్ కాలనీలో ఉన్న వినాయక ట్రేడర్స్ డివైడర్ మధ్యలో ఓ గుర్తుతెలియని వ్యక్తి అను మానాస్పద స్థితిలో మృతి చెందినట్లు సీఐ వై.సుధాకర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం మృతుడి వయస్సు దాదాపు 30-35 ఏళ్ల మధ్య ఉం టుందన్నారు. ఒంటిపై బ్లూ వైట్ గ్రీన్ కలర్ చుక్కలతో ఉన్న నెక్ టీషర్ట్, బ్లూ జీన్స్ ప్యాంట్ వేసుకున్నాడు. శరీరంపై తీవ్రగాయాలు ఉన్నాయి. ఎవరైనా కొట్టి చంపారా లేక సహజ మరణమా అనే కోణంలో విచారణ జరుపుతున్నట్లు చెప్పారు. మృతదేహాన్ని ఎంజీఎం ఆస్పత్రిలోని మార్చురీకి తరలించి భద్రప ర్చినట్లు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 87126-85122, 87126-85008 నంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలని కోరారు.

సామాజిక చైతన్యమే కళాకారుల కర్తవ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ల నరసింహా

- ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ల నరసింహ

ఖిలా వరంగల్ : కళాకారులకు సామాజిక చైతన్యమే ప్రధాన కర్తవ్యమని పీఎస్‌ఎం రాష్ట్ర కార్యదర్శి కట్ల నరసింహ అన్నారు. సోమవారం వరంగల్ ఉర్సుగు ట్ట సమీపంలోని ప్రజానాట్య మండలి కార్యాలయం లో జానీ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లా డుతూ సమాజంలో కులతత్వం, మతతత్వం, ప్రాం తీయతత్వం అనేక మూఢనమ్మకాలకు గురవుతు న్నారని అన్నారు. కళాకారులు నిత్యం ఒక లక్ష్యంతో పనిచేయాలనుకున్నప్పుడు రాజకీయ చైతన్యం కూడా ఆవసరమని తెలిపారు.ఈనెల 7నుంచి 10 వరకు మహబూబాబాద్‌లో జరిగే రాజకీయ శిక్షణ శిబిరాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చా రు. సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపా ధ్యక్షుడు సాంబరాజు, యాదగిరి, ఉపాధ్యక్షులు వినోద్, వలదాసు దుర్గయ్య, రాజేష్ ఖన్నా, జీవన్, లావణ్య, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

గిరిజన విజ్ఞాన పీఠం అభివృద్ధికి సహకరిస్తాం



ప్రొఫెసర్ బాబురావును సన్మానిస్తున్న వినోద్‌లోక్ నాయక్

హన్మకొండ కల్చరల్ : జానపద గిరిజన విజ్ఞానపీ ఠంలో విద్యార్థులకు ఉన్నత విద్య అందించడానికి వివిధ కోర్సులు ప్రవేశపెట్టాలని అందుకు ప్రభు త్వంతో చర్చిస్తామని, పీఠం అభివృద్ధికి సహకరిస్తా మని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు అంగోత్ వినోద్‌లోక్ నాయక్ అన్నారు. సోమవారం వరంగల్ తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠాన్ని యువజన రాష్ట్ర కాంగ్రెస్, విద్యార్థి నాయకు లు సందర్శించారు. ఈ సందర్భంగా పీఠం పీఠా ధిపతి ప్రొఫెసర్ భుక్య బాబురావును నాయకులు శాలువాతో సన్మానించారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యా ర్థుల పాత్ర మరువరానిదన్నారు. విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించదానికి తగిన ఏర్పాట్లు చేస్తా నని అన్నారు. కార్యక్రమంలో నాయకులు భుక్య రమేష్‌నాయక్, డాక్టర్ ఎం.వెంకట్‌నాయక్, ఎల్.క రుణాకర్‌నాయక్, తేజావత్ నాగరాజ్, బి.తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

న్యూశాయంపేట : తెలంగాణ ఉద్యమకారుల ఆ కాంక్షలు నెరవేర్చాలని, వారి కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు టి.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ కార్యాల యంలో జిల్లా కార్యవర్గ సమావేశం మదెల ఎల్లేశ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సంద ర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉ ద్యమకారులను, పార్టీలను, సంఘాలను గుర్తించా లన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సరైన న్యా యం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, నాయకులు శ్రీనివాస్, లక్ష్మణ్, ఎం.భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ రాజయ్య మృతి



రాజయ్య (ఫైల్)

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ ఎక నామిక్స్ విభాగం రిటైర్డ్ ఆచార్యులు గుజ్జుల రాజయ్య(75) సోమవారం మృతి చెందాడు. హను మకొండలోని సర్క్యూట్ గెస్ట్‌హౌజ్ రోడ్డులోని గోకు ల్‌నగర్‌కు చెందిన ఆయన ఇటీవల అస్వస్థతకు గురై హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఆయన కు భార్య, కుమారుడు ఉన్నారు. ఎకనామిక్స్ వి భా గంలో విభాగం అధిపతిగా, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మ న్‌గా, హనుమకొండలోని యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపల్‌గాను బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం భారత్‌వికాస్ పరిషత్ సభ్యులు, శ్రీసరస్వ తి విద్యాపీఠం రాష్ట్ర కార్యవ ర్గసభ్యుడిగా ఉన్నారు. సో మవారం సాయంత్రం అం త్యక్రియలు జరిగాయి. రా జయ్య మృతిపై కేయూ అ ధ్యాపకుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ మామిడాల ఇస్తారి, ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ సంఘ్‌సంచాలక్ కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ చిలక మారి సంజీవ, భారత వికాస్ పరిషత్ హనుమకొం డ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్‌కుమార్, జనరల్ సెక్ర టరీ సత్యనారాయణ సంతాపం తెలిపారు.

విరిగిన విద్యుత్ స్తంభాలు

- రెండు మూగజీవాల మృతి



మృతి చెందిన మూగ జీవాలు

హసన్‌పర్తి : గాలి వానకు విద్యుత్ స్తంభాలు విర గడంతో పాటు విద్యుత్ షాక్‌కు గురై రెండు మూగ జీవాలు మృతి చెందిన సంఘటన మండలంలోని బైరాన్‌పల్లిలో సోమవారం చోటుచేసుకుంది. గ్రా మానికి చెందిన పిడుగు దేవేందర్‌కు సంబంధించిన రెండు ఆవులు, ఎద్దులు మేతకు వెళ్లాయి. ఆదివారం గాలి దుమారానికి ఆ ప్రాంతంలో విద్యుత్‌స్తంభా లు విరిగిపడ్డాయి. దీంతో ఆ మూగజీవాలు వి ద్యు త్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు పేర్కొన్నారు. వీటి విలువ రూ.1.70 లక్షలు ఉంటుందని రైతులు చెప్పారు.

పంచనామా...

సమాచారం అందుకున్న పశువైద్యాధికారి అర్చన సంఘటన స్థలాన్ని చేరుకున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ షాక్‌కు గురైన తీరును పరిశీలించారు. స్థానికంగా పంచనామా నిర్వహించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్ డిమాండ్ చేశారు.

73,078.440 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

- వరంగల్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సీహెచ్ శివప్రసాద్‌రెడ్డి

ఖిలా వరంగల్: వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఐకేపీ, పీఏసీఎస్, ఎఫ్‌పీఓ, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 73, 078.440 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సీహెచ్ శివప్ర సాద్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 2023-24 రబీ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 193 కొనుగోలు కేంద్రాల్లో 14,228 మం ది రైతుల నుంచి రూ.160.33కోట్ల వ్యయంతో 73, 078.440 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశా మన్నారు. మిగిలి ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధ నల మేరకు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే 79950 50785 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని కోరారు.

జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షం

హన్మకొండ: హనుమకొండ జిల్లాలో ఆదివారం రాత్రి మోస్తరునుంచి భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో వర్షం కురువడంతో జన జీవనం అతలాకుతలం అయింది. జిల్లాలో సగటు వర్షపాతం 37 మిల్లీ మీటర్లు గా నమోదైంది. దామెరలో అత్యధికంగా 63.3 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ధర్మసాగర్‌లో 59.7, పరకాలలో 59.4, వేలేరులో 48.1, ఐనవోలులో 46.1, కాజీపేటలో 41.8, ఆత్మకూర్‌లో 40.4, హనుమకొండలో 34.7, శాయంపేట 33.7, భీమదేవరపల్లిలో 26.5, ఎల్కతుర్తిలో 21.2, హసన్‌పర్తిలో 16.3, నడికుడ లో 17.6, కమలాపూర్‌లో 9.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు షురూ

విద్యారణ్యపురి: హనుమకొండ జిల్లాలో పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. జిల్లాకేంద్రంలోని ప్రాక్టిసింగ్ హై స్కూల్ కేంద్రంలో నిర్వహించిన తొలిరోజు పరీక్షలో 194మందికి 174 మంది హాజరైనట్లు డీఈఓ కార్యాలయంలోని ఏసీజీ చలపతిరావు తెలిపారు.